

# దేవుళ్లపై వ్యాఖ్యలు... పోచంపల్లిలో బిజెపి ఆగ్రహం..

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ పిలుపుమేరకు భూదాన్ పోచంపల్లి నేతాజీ చౌరస్తాలో బీజేపీ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. డబ్బికార్ సాయిష్, మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ మాట్లాడుతూ..

వివరాలు 2లో

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 30 సెప్టెంబర్ 2026 పేజీలు:10

# నిన్నటి పోరాట ఫలితం..

## నేడు విజయం గుడిపల్లి విద్యుత్ సమస్యలను పరిష్కరించిన - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**గుడిపల్లి, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి) :**
నిన్నటి పోరాట ఫలితం నేడు విజయం అనే నినాదంతో గుడిపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలు ఎట్టకేలకు పరిష్కారమయ్యాయి. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చొరవతో గ్రామానికి కొత్త విద్యుత్ స్తంభాలు మంజూరై, పనులు వేగంగా పూర్తి అవుతున్నాయి.గ్రామంలో నెలకొన్న లో-వోల్టేజ్, విద్యుత్ స్తంభాల కొరత సమస్యను గ్రామ ప్రథమ పౌరుడు కూన్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు.

మిగతా 2 లో





# రైలు ఢీకొని గొర్రెలు మృతి...

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
రైలు ఢీకొనడంతో సుమారు 350 గొర్రెలు మృతి చెందిన ఘటన భూదాన్ పోచంపల్లి మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కృష్ణ య్యకు చెందిన గొర్రెలు బిబినగర్ మండ లంలోని కొండమడుగు సమీపంలో రైలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనతో కృష్ణయ్య కుటుంబం తీవ్రంగా నష్టపోయింది.

మిగతా 2 లో

# - గొర్రెల కాపరికి ఎమ్మెల్యే అండ



# నిన్నటి పోరాట ఫలితం..

మొదటిపేజీ తరువాయి

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను గుడిపల్లి గ్రామానికి పంపించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు తక్షణమే స్పందించి, గ్రామానికి కావలసిన విద్యుత్ స్తంభాలను తీసుకొచ్చి పనులను పూర్తి చేస్తున్నారు. తమ సమస్యను ఇంత వేగంగా పరిష్కరించినందుకు గాను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి, గుడిపల్లి గ్రామ ప్రజల తరపున మరియు గ్రామ సర్పంచ్ కూన్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండే నాయకుడు మన ఎమ్మెల్యే బాలు నాయక్ గారని ఈ సందర్భంగా గ్రామస్థులు కొనియాడారు..







# దేవుళ్లపై వ్యాఖ్యలు... పోచంపల్లిలో బిజెపి ఆగ్రహం..

మొదటిపేజీ తరువాయి

హిందువులను దేవుళ్ల పేరుతో విభజించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. హిందువుల ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేయవద్దని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంజి బసవలింగం, రచ్చ సత్యనారాయణ, పల్లికాడి బసవయ్య, మేకల చొక్కారెడ్డి, సుర్విపి శ్రీను, ముద్దం హరీష్ యాదవ్, రామిడి యాదిరెడ్డి, ఉప్పునూతల నరసింహ, గొలనుకొండ ప్రభాకర్, మేకల చంద్రవాస్ యాదవ్, ఈడమోని అంజయ్య, అంబదాస్, చెరుకు రాములు, బండిరాల సుశీలమ్మ, చింతల ఉపేందర్, మద్ది మధుసూదన్ రెడ్డి, సగ్గు మల్లారెడ్డి, సీత మణికంఠ, మహేష్, బేతి నిఖిల్, కోట మల్లేష్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైలు ఢీకొని గొర్రెలు మృతి.. గొర్రెల కాపరికి ఎమ్మెల్యే అండ

మొదటిపేజీ తరువాయి





విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.లక్ష అందజేసి అండగా నిలిచారు. బాధితుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నష్టపరిహారం అందేలా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షీప్ అండ్ గోట్ ఫెడరేషన్ చైర్మన్, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసుల అంజయ్య, పిఏసిఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, ఉప సర్పంచ్ దాసరి నర్సింహ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం

**పెద్దవూర సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**

మండలంలోని,చలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ని శాలువాతో ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయులు మరియు సర్పంచ్ సల్లా అంజిరెడ్డి,మాట్లాడుతూ పర్వేదుల నుంచి చలకుర్తి గ్రామానికి ప్రతి రోజూ వచ్చి చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి,చలకుర్తి గ్రామస్తుల తరపున మరియు మా తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము అని తెలియజేశారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ చైర్మన్ జానపాటి కళమ్మ,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ రెడ్డి,వార్డు మెంబర్ మస్తాన్,శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,బాలకృష్ణ రెడ్డి, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ కొట్టె బాలయ్య యాదవ్,అయితబోయిన పెద్ద సైదయ్య గౌడ్,చిన్న సైదయ్య గౌడ్, శంకర్ గౌడ్,తరుణ్ రెడ్డి,జెజాల నాగరాజు,అభినవ్ యాదవ్,వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ మరియు చలకుర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కొండమల్లేపల్లి విద్యార్థుల ప్రతిభ

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**

నల్గొండలో ఈనెల 27వ తేదీ ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కొండమల్లేపల్లి కరాటే విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో పోటీపడి విజయం సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా విజేతలను ఎంఆర్ఓ మన్నె నరేందర్, సర్పంచ్ యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కరాటే మాస్టర్ కొండ్రపల్లి సురేష్, పంచాయతీ సెక్రటరీ, టీపీఎస్ఎఫ్ డీవీకే డివిజన్ అధ్యక్షుడు ఆర్. జైహిందర్, ఎస్. అజయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.



# పసునూరులో ఎస్జీఎఫ్ ఖోఖో పోటీలు

## - తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి పోటీలకు వందలాది మంది విద్యార్థులు
## - క్రీడా స్ఫూర్తితో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**నాగారం, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:**

మండల పరిధిలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి ఎస్జీఎఫ్ ఖోఖో టోర్నమెంట్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, తహసీల్దార్ దేవేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎర్ర హరికిషన్, పీడీ బత్తుల కళమ్మ పోటీలను ప్రారంభించారు.

**వందలాదిగా విద్యార్థుల హాజరు**

నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఖోఖో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటారు. వివిధ మండలాల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు వందలాదిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ముజ్జిగ సూర్యకాంతం, నాగారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. జ్ఞానేశ్వరాచారి, ఫణిగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, పసునూరు ఎల్ఎఫ్ఎల్ ప్రధానో పాధ్యాయులు బింగి శ్రీనివాస్, తుంగతుర్తి ఎస్జీఎఫ్ డివిజన్ సెక్రటరీ సన్నీల్ల యాదయ్య, ఎస్జీఎఫ్ బాధ్యులు కే. యాకయ్య, కే. మహేష్,



కల్పన, సైదులు, బి. రజిత, సూర్యాపేట జిల్లా బాధ్యులు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

**దాతల సహకారం**

పోటీలకు అవసరమైన బహుమతులను పసునూరు సబ్ పోస్టుమాస్టర్ ఆకుల స్వరూప అందించారు. భోజన ఏర్పాట్లను ఆర్ఎంపీ గోపగాని వెంకన్నశ్రీదేవి దంపతులు, టెంట్ ఏర్పాట్లను ముజ్జిగ సంపత్ సూర్యకాంతం, డీజే సౌకర్యాన్ని తుంగతుర్తికి చెందిన బండి నవీన్ అందించారు. పసునూరు పాఠశాల ఉపాధ్యాయులు కే. సైదులు, శివకుమార్, శోభారాణి, రాజు, రాములు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**నల్లగొండ సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శాలిగౌరారం: మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకా ణాల్లో అగ్రికల్చర్ ఆఫీసర్ సౌమ్యశృతి ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువులు, పురుగు మందుల నిల్వలు, లైసెన్సులు, కొనుగోలువిక్రయ రికార్డులు, బ్యాచ్ నంబర్లు, గడువు తేదీలను





క్షుణ్ణంగా పరిశీలించారు.గడువు ముగిసిన పురుగు మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదని డీలర్లను హెచ్చ రించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే మందులను విక్రయించాలని సూచించారు. నకిలీ లేదా గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులను విక్రయించిన డీలర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు నాణ్యమైన మందులు మాత్రమే అందించాలని సూచిం చారు. కల్తీ ఎరువులు లేదా కల్తీ ఎన్‌పీకే మిశ్రమాలను విక్రయించినట్లు తేలితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తప్పవని అగ్రికల్చర్ ఆఫీసర్ సౌమ్యశృతి స్పష్టం చేశారు.

# సుంకరి కేశయ్య సేవలు చిరస్మరణీయం

**నల్లగొండ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

కేతేపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి కేశయ్య ఇటీవల మృతి చెందగా, వల్లభాపురంలోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దశదినకర్మ, సంతాప సభకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సంతాప సభలో దైద రవీందర్ మాట్లాడుతూ.. బొప్పారం గ్రామ ప్రజల హృదయాల్లో సుంకరి కేశయ్య చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బోల్ల వెంకట్‌రెడ్డి, బొప్పారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివయ్య, కాంగ్రెస్ నాయకుడు సోమయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు సంజీవరెడ్డి, ఇసాక్, చౌడయ్య, వెంకన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి

## - ఉద్యోగ భద్రత,సంక్షేమానికి ప్రాధాన్యం

## - టి డబ్ల్యూ యుఎస్ డబ్ల్యూ ఎఫ్ కూటమికి మద్దతుగా ప్రచారం

## - ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**

ఆర్టీసీ కార్మికుల హక్కులు,ఉద్యోగ భద్రత,సంక్షేమం కోసం కృషి చేస్తామని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు.తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట డిపోలో టి డబ్ల్యూ యుఎస్ డబ్ల్యూ ఎఫ్ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో వారి సమస్యలపై చర్చించారు.మెరుగైన వేతనాలు, పదోన్నతులు, ఆరోగ్య భద్రత, కుటుంబ సంక్షేమం,పెండింగ్ సమస్యల పరిష్కారంపై గుర్తింపు యూనియన్ బలంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వంలో విలీనం ప్రక్రియకు సంబంధించిన అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

### బాణం,నక్షత్రం గుర్తులకు ఓటేయాలి

అక్టోబర్ 9న జరిగే టీజీఎస్‌ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో టి డబ్ల్యూ యుఎస్ డబ్ల్యూ ఎఫ్ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. బాణం, నక్షత్రం గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీని బలోపేతం చేయడం, కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించడం, కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# గురువే.. భావి భారతానికి దిక్సూచి!

## - విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

## - ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**తుంగతుర్తి, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి):**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో చలపతి, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ లింగయ్యతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తరగతి గదిలో పాఠాలు చెప్పే గురువు.. సమాజానికి భవిష్యత్ తరాలను అందించే శిల్పి అని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం అభినందనీయమన్నారు.ఉపాధ్యాయుల సేవలకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని, ఉత్తమ ఉపాధ్యాయులు మరింత స్ఫూర్తితో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పోషకాహారం తోనే ఆరోగ్యకరమైన సమాజం - గానుగుబండ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాస కార్యక్రమం

**తుంగతుర్తి, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి):**

గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని సర్పంచ్ మాతంగి వెంకటమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగబండ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాస కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం, పోషక విలువలు, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రమీల, ఉప సర్పంచ్ ఎనగందుల లావణ్య, అంగన్వాడీ టీచర్లు గుండగాని శోభ,జ్యోతి, అంజలి, ఆశా కార్యకర్త రమ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యల గుర్తింపు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**

గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా ఏలూరులోని సీహెచ్ఎస్‌డీ సెయింట్ థెరిస్సా కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు కీతవారిగూడెంలో భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ కార్య క్రమాన్ని నిర్వహించారు.రైతులు,గ్రామస్థు లతో చర్చించి గ్రామంలోని సమస్యలు,అవసరాలు, వనరులు,వ్యవసాయ పరిస్థితులను గుర్తిం చారు. సామాజిక,వనరుల పటాలను రూపొందించి సాగు భూములు, నీటి వనరులు,పంటలు, పశుసంపద తదితర వివరాలను నమోదు చేశారు.పంటల సాగు కాలాలు,వర్షపాతం,నీటి లభ్యత,రైతులు ఎదు ర్కొంటున్న సమస్యలపై గ్రామస్థులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఏ.నరేష్, ఆదర్శ్,సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం, రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.విద్యార్థినులు నవ్యశ్రీ, మోనికా, మనీషా, హేమలత,సత్యజ్యోతి,సౌమ్య కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.



# ఉపాధి హామీ పనీలో సోషల్ ఆడిట్ అడిషనల్ డిఆర్డిఓ సురేష్





**ఆలేరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**



2025 -2026 హార్థిక సంవత్సరంలో 16వ విడత ప్రజా తనిఖీలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీఓ అరుణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ ఆడిట్ సామాజిక తనికి కి వారు హాజరై మాట్లాడుతూ 2025 -2026 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన 355 పనులకు గాను 3,63,95,815 రూపాయలు సామాజిక టానికి బృందం వారు సెప్టెంబర్ 17 వ తారీకు నుండి 28 వరకు తనిఖీ చేసి గ్రామసభలు నిర్వహించారన్నారు. అందులో భాగంగా ఏ ఈ పి ఆర్ 18 78, టెక్నికల్ అసిస్టెంట్లు 4000 కంప్యూటర్ ఆపరేటర్లు 921 పంచాయతీ కార్యదర్శులకు 21 29 రూపాయలు ఫీల్డ్ అసిస్టెంట్లు 31 75 రూపాయలు మొత్తం 12 103 రూపాయలు రికవరీ ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వివో మండడి ఉపేందర్ రెడ్డి, ఏవి ఎంఆర్ ఆదిత్య వర్ధన్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏపీఎం అనురాధ దేవి, ఎస్ టి ఎం తిరుపతి, ఎస్ఆర్పి వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ రామచంద్రయ్య, మానస కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి స్వరాజ్యం సరళ పలు గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# లాభాల బాటలో సింగిల్ విండో పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి




**ఆలేరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లాభాల బాటలో పిఏసిఎస్ నడుస్తుందని సింగిల్ విండో చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన సభ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీట వేసిందంటే కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బంది జరగలేదన్నారు. కొనుగోలు చేసిన అనంతరం డబ్బుల విషయంలో కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి రైతు ఖాతాలో డబ్బులు జమ చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతులకు పిఏసిఎస్ ఆధ్వర్యంలో రుణాలు ఇవ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వం తొందరలోనే ప్రకటిస్తాదని గుర్తు చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా వ్యవసాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు చాడ రాజు ,ఒట్టిపల్లి శ్రీనివాస్, బండ వీర మల్లయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, చెక్క వెంకటేష్, శ్రీను, ముత్తయ్య, స్వరూప, యాదమ్మ, బిక్షపతి, సింగిల్ విండో సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల కోరల్లో గ్రామ చెరువు

## - పునరుద్ధరణ చేయాలని త్రిపురారం మండల పార్టీ బిజెపి అధ్యక్షుడు రెమడాల రమేష్



**త్రిపురారం సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని 30 ఎకరాల 27 గుంటల భూమిని పై విస్తీర్ణం కలిగి ఉన్నది. ఇటీవల కొంతకాలంగా కొంతమంది భూకబ్జాదారులు చెరువు ఎఫ్ టి ఎల్( ఫుల్ ట్యాంక్ లెవెల్ ) పరిధిలోని శిఖం భూముల్లోకి చొచ్చుక వచ్చి అక్రమంగా అక్రమాలు చేస్తున్నారు ఇలా చేయడం వలన చెరువు నీటి నిలువ సామర్థ్యం పూర్తిగా తగ్గి పోయింది భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ఇట్టి విషయాన్ని రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ వెంటనే స్పందించి చెరువు హద్దులను నిర్ధారించవలసిందిగా అక్రమణాలను తొలగించి పూర్వ వైభవము తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా చెరువు అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయవలసినదిగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రెమడాల రమేష్ గారు ప్రధాన కార్యదర్శి మహేష్ గారు సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి గారు కటికం మల్లికార్జున్ గారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ సతీష్ కుమార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఆశ వర్కర్లకు ఘన సన్మానం

**ఆలేరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**

సెప్టెంబర్ 17ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని నెల రోజులపాటు బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా తలపెట్టిన సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా మంగళవారం ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కుమ్మరిండ్ల లక్ష్మి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు శేషత్వం అర్చన లు అంగన్వాడి టీచర్లను,ఆశా వర్కర్లను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోది ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు ప్రజలకు సేవను అందించినందుకు సెప్టెంబర్ 17 ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని , అక్టోబర్ 17 వరకు నెల రోజులు పాటు దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్ మిలన్ సేవ కార్యక్రమంతో గ్రామాల్లోని బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు సేవ చేస్తున్నటువంటి అంగన్వాడి టీచర్లను ఆశ వర్కర్లను సన్మానించాలని ఉద్దేశంతో బిజెపి పార్టీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు టంగుటూరు, సాయి గూడెం,



మందనపల్లి, కొల్లూరు ,శారాజీ పేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగిందని తెలిపారు. ఆయా గ్రామాల్లోని అంగన్వాడి టీచర్లు జాలపు మమత పిన్నింటి భాగ్య భూపెల్లి సంతోష దీ.అండాలు, జీ రాజమణి కోటగిరి బాల నరసమ్మ వీస పర్వీన్ ఎలిజబెత్ ఎలా పద్మ ఆశ వర్కర్లు జి విజయ బి లక్ష్మి గృధ పాక లక్ష్మి సన్మానించడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరిండ్ల




లక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు కటికే వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి గా. అమరేందర్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం యాదగిరి కాంట్రాజు శ్రీనివాస్ కార్యదర్శి బైరి మహేంద్ర బీజేవైఎం మండల అధ్యక్షుడు మంత్రి సాయి ప్రసాద్ ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషన్ ఐలి కృష్ణ గాజుల సారయ్య గంధం కృష్ణమూర్తి అజయ్ దిలీప్ నిమ్మల సుధాకర్ రెడ్డి రవీందర్ రెడ్డి దూడల సిద్ధులు జూకంటి స్వామి కొండి అఖిల్ రెడ్డి చింతకింది భాస్కర్ దూడల ఎలేందర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నార్ముల్ మదర్ డైరెక్టర్ బిఆర్ఎస్ ఖాతాలో కృషి చేసిన గొంగిడి దంపతులకు అభినందనలు

**ఆలేరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**

సోమవారం జరిగిన నార్ముల్ మదర్ డైరెక్టర్ పదవిని బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోకి తీసుకురావడానికి కృషి చేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారు, మాజీ డిసిజిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ని అభినందించిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి .అనంతరం డైరెక్టర్ గా గెలుపొందిన దొంతిరి సోమి రెడ్డి గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ పాపట్ల నరహరి డైరెక్టర్లు సంధిల్ల భాస్కర్ గౌడ్, ఒగ్గు బిక్షపతి, కస్తూరి పాండు, మైలార్ గూడెం గ్రామ సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి, రమణ రెడ్డి, సతీష్ రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ బాలికల జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్

**ఆలేరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**

అక్టోబర్ రెండు 2026 శుక్రవారం నాడు 9 గంటలకు స్థానిక ప్రెస్ క్లబ్ ఆలేరు నందు జూనియర్ బాలికల జిల్లా స్థాయి జట్టు ఎంపిక జరుగుతుంది కాబట్టి హిట్ ఎంపికలు పాల్గొన్న క్రీడాకారులు నవంబర్ 30 2006 తర్వాత జన్మించిన వారై 20 సంవత్సరాల లోపు వారి ఉండి 65 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య పేర్కొన్నారు. ఎస్ఎస్సి మెమోతో పాటు ఆధార కార్డు తీసుకొని రావాలని ఇట్టి జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 10 నుండి 12 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్**



**హాలియా,సెప్టెంబర్29(ప్రజా జ్యోతి)**

రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసేందుకు,అక్రమ నిల్వలను అరికట్టేందుకు హాలియా పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి వి.వినోద్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పలు దుకాణాలు,గోదాములను పరిశీలించి డీలర్ల రికార్డులను తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో భాగంగా ఎరువుల డీలర్ల వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లు,ఎరువుల విక్రయ లైసెన్సులు,ఓ ఫారాలు ముఖ్యమైన పత్రాలను ఆ శాఖ అధికారులు పరిశీలించారు. అనంతరం గోదాములను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి,అనుమతులు లేకుండా ఎలాంటి ఎరువులను నిల్వ చేయకూడదని,లైసెన్సులో పేర్కొన్న వాటిని మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు.ప్రతి ఎరువుల కంపెనీకి సంబంధించిన ఇన్వాయిస్‌లు, 'ఓ' ఫారాలు రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలని డీలర్లను ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలకు లోబడి పారదర్శకంగా వ్యాపారం సాగించాలని,ఎరువుల విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. ఎరువుల విక్రయాలు,నిల్వల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హాలియా సహాయ వ్యవసాయ సంచాలకురాలు సరిత,మండల వ్యవసాయ అధికారి ఎం. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి అక్రమాలు బయటపడితే... చిల్లరగాళ్లతో తిట్టిస్తారా..!

## - బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకుల ధ్వజం

**దామరచర్ల, సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ అండతో నాయకులు, అనుచరులు సాగించిన అక్రమాలను ఆధారాలతో బయటపెట్టిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )పై టిఆర్ఎస్ కార్యకర్తలుగా చెప్పుకుంటున్న చిల్లరగాళ్లతో వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని మండల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకుడు కర్నాటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో అప్పటి నాయకులు, అనుచరులు విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వారి అవినీతి చిట్టాను ఇటీవల స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధారాలతో సహా రట్టు చేయడంతో, తట్టుకోలేకనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు రోజుకు ప్రెస్ మీట్ పెడుతూ చిల్లరగాళ్లతో బిఎల్ఆర్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వై టి పి ఎస్ నిర్వాసితులను 9 ఏళ్ళు బిఆర్ఎస్ నాయకులు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత ఎమ్మెల్యే చొరవతో పరిహారం అందజేయడంతో పాటు, సుమారు 440 మందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే బిఎల్ఆర్ ది అన్నారు. భూములు లేకపోయినా బినామీ పేర్లతో పరిహారంతో పాటు ఉద్యోగాలు పొందిన అక్రమ చరిత్ర కొందరు బిఆర్ఎస్ నాయకులదన్నారు. దామరచర్ల కు



చెందిన నాయకుడు ఒకరు తన తండ్రి రెవిన్యూ ఉద్యోగిగా ఉంటూ రికార్డులను తారుమారు చేసి దాదాపు 25 ఎకరాల ప్రభుత్వ భూములను కొట్టేశారని, అలాంటి వ్యక్తి మచ్చలేని, సామాజిక సేవతో పేరుగాంచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై స్థాయికి మించి వ్యక్తిగత దూషణలకు పాల్పడుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ పే టి యం అవినీతి అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేసి అన్ని నిజాలు వెలుగులోకి తీసుకొస్తామన్నారు. స్థాయికి మించి ఎమ్మెల్యే పై బిఆర్ఎస్ పేటీఎం బ్యాచ్ వ్యక్తిగత దూషణకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎస్కే షఫీ, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాలం వేణు యాదవ్, శివ చరణ్ నాయక్, కిషన్ నాయక్, కోటిరెడ్డి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక దినోత్సవ పోటీలలో డిస్ట్రిక్ట్ సెకండ్ బహుమతి సాధించిన క్రిష్ణవేణి విద్యార్థులు

**రామన్నపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ డిస్ట్రిక్ సెకండ్ ప్రైజ్ సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎస్.శరణ్ తేజ్, లవణం విశ్వ సాయి, ఎస్ శ్రీకారుణ్య, తస్లీం ఖానం, ఈ. శ్రీవిద్య తదితరులు జిల్లా పర్యావరణ మరియు టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్ మురళి ని కరెస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి అభినందించారు.



# అడిగిన వెంటనే నిధులు ఇచ్చే దేవుడు ఉత్తమ్ - బొత్తలపాలెం గ్రామానికి రూ. ఒక కోటి 50 లక్షలు మంజూరీ

## - జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోతిలాల్

**పాలకవీడు, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):** అడిగిన వెంటనే అభివృద్ధి నిధులు మంజూరి చేసే దేవుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోత్ మోతిలాల్ నాయక్ ప్రశంసించారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ చొరవతో ఆర్ అండ్ బి శాఖ నుండి పాలక వీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.1.50 కోట్లు నిధులు మంజూరి చేయించారని తెలిపారు. ఈ నిధులతో బొత్తలపాలెం గ్రామం ప్రారంభం నుండి గ్రామం చివరి వరకు పాలకవీడు మండల కేంద్రానికి వెళ్లే రహదారికి ఇరువైపులా పటిష్టమైన డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.త్వరలో మంత్రి ఉత్తమ్ చే శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు.హుజూర్ నగర్ శాసనసభ్యులు గా, జిల్లా మంత్రిగా పాలకవీడు మండల సర్వతో ముఖాభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న సహాయ సహకారాలు మరువలేని అన్నారు. ఆయన నాయకత్వంలో తండాలు, గ్రామాలు నగరాలతో సమానంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కోరగానే నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తమ్ కు తనతో పాటు పాలకవీడు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



# అనాథ పిల్లల మధ్య జూలకంటి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు, జూలకంటి వెంకట్ రెడ్డి ప్రమీలమ్మల పెద్ద కుమారుడు బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు జూలకంటి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కోదాడ లోని శనగల రాధకృష్ణ అనాథ ఆశ్రమంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమం లోని పిల్లల సమక్షంలో రాజశేఖర్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సేవా కార్య క్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కీర్తి యలమంచయ్య గౌడ్,జూలకంటి సత్తిరెడ్డి,పందుల నాగరాజు,కొండమీది సుధాకర్, రాయిశెట్టి సతీష్,కొండమీది నవీన్ (కేపీ) తదితరులు పాల్గొని శాలువాలతో సన్మానించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# జర్నలిస్టుల ధర్నాను విజయవంతం చేయాలి

**మల్లేపల్లి, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ధర్నా, నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీ యు డబ్ల్యూ జేఐ జే యూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్‌రావు పిలుపునిచ్చారు.దేవరకొండ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులు ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని గాదె గిరిధర్‌రావు పిలుపునిచ్చారు.



# చెరువుగట్టు దుకాణాలకు బహిరంగ వేలం రూ. 39,20,001/- ఆదాయం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా**

నార్కట్‌పల్లి మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెరువుగట్టు నందు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గల దుకాణాలు (షాపు నెం. 1 నుండి 5 వరకు) నిర్దేశిత కాలపరిమితికి గాను ఈరోజు ఆలయ ప్రాంగణంలో వేలం నిర్వహించడం జరిగింది.ఈ వేలం పాటలో అత్యధిక మొత్తం పాడిన ఎ-1 పాటదారులకు వేలం ఖరారు చేయడం జరిగింది. ఈ వేలం ద్వారా దేవస్థానానికి మొత్తం రూ. 39,20,001/- (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల ఇరవై వేల ఒక్క రూపాయి)రాబడి సమకూరింది.

దుకాణాల వారీగా వేలం పాట వివరాలు (ఎ-1 వివరములు)
క్ర.సం. వేలం వివరములు ఖరారైన వేలం మొత్తంఎ ే ల ం దక్కించుకున్న వారి పేరు (ఎ-1)
1 అమ్మవారి ఆలయం వద్ద షాపు నెం. 1 రూ. 13,00,001/- మేడి సతీష్
2 అమ్మవారి ఆలయం వద్ద షాపు నెం. 2 రూ. 8,50,000/- కె. విజయలక్ష్మి
3 అమ్మవారి ఆలయం వద్ద షాపు నెం. 3 రూ. 4,50,000/- బాలెం అండాలు
4 అమ్మవారి ఆలయం వద్ద షాపు నెం. 4 రూ. 9,20,000/- బాలెం జంగులు
5 అమ్మవారి ఆలయం వద్ద షాపు నెం. 5 రూ. 4,00,000/- బాలెం అండాలు
మొత్తం5 దుకాణాల వేలం రాబడిరూ. 39,20,001/-

వేలం పాట ముగిసిన అనంతరం నిబంధనల మేరకు వేలం దక్కించుకున్న పాటదారులు నిర్దేశిత మొత్తాన్ని ఆలయ నిబంధనల ప్రకారం చెల్లించాల్సి ఉంటుందని, దేవస్థాన నిబంధనలకు లోబడి మాత్రమే వ్యాపారాలు నిర్వహించుకోవాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు దేవస్థాన చైర్మన్, ధర్మకర్తల మండలి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మరియు వేలం పాటదారులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు అమెరికా ఉద్యోగి ఆర్థిక చేయూత

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2026 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జె. సంవలిత, ఎం. అలేఖ్య, పి. అలేఖ్యలకు పోచంపల్లి గ్రామానికి చెందిన అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దొంత భాస్కర్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు భాస్కర్ చేసిన సహాయం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ మిత్రుడు సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు రేవతి, అంజయ్య, జానకిరాములు, సోమిరెడ్డి, స్వర్ణలత, కృష్ణ, విజయ, మాధవి తదితరులు పాల్గొన్నారు.




# క్రీడాస్థలం కోసం భూమిని కేటాయించాలంటూ తహసిల్దార్ కు వినతి

**దామరచర్ల, సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రమైన దామరచర్ల లో క్రీడాకారుల కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలంటూ మంగళవారం మాజీ సర్పంచ్ బంటి కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తహసిల్దార్ జవహర్ లాల్ కు వినతి పత్రం అందజేశారు. క్రీడాస్థలం కోసం దాదాపు 3 నుండి 10 ఎకరాల వరకు అవసరం ఉంటుందని, దామరచర్ల లో సర్వేనెంబర్ 686 లో ప్రభుత్వ భూమి ఉందని దానిని పరిశీలించి క్రీడా ప్రాంగణం కోసం కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ జవహర్లాల్ సర్వే నెంబర్ 686లో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు. పూర్తిస్థాయి రికార్డులు తనిఖీ చేసి అవసరమైన భూమిని కేటాయించేలా చర్యలు చేపడతామని తెలిపినట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలం వెంకన్న యాదవ్ , వార్డు సభ్యుడు ఎస్కే షఫీ, కర్నాటి మోహన్ రెడ్డి,డీజే మధు, గాలం వేణు యాదవ్, సందీప్ తదితరులు ఉన్నారు.




# అనంతారంలో ఘనంగా సూర్యాపేట నియోజకవర్గ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

## - ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అనంతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూర్యాపేట నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ కబడ్డీ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ మంగళవారం అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్ తో కలిసి ఆయన క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రంశెట్టి రవీందర్, పీడీ ప్రమీలల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల మార్చ్ పాస్ట్ పరేడ్, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు విచ్చేసిన అతిథులను, క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని కొనియాడారు. విద్యతో పాటు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మెడిసిన్ సీటు సాధించిన బాలికకు పదివేల రూపాయలు విరాళం ఇదే వేదికపై అనంతారం గ్రామానికి చెందిన ఒక పేద కుటుంబానికి చెందిన బాలిక కఠిన పరిస్థితులను అధిగమించి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల సర్వోత్తమ్ రెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు.ఆమె ఉన్నత చదువులకు మద్దతుగా తన వంతు బాధ్యతగా పదివేల రూపాయల నగదును



డొనేషన్ అందించి పెద్దమనసు చాటుకున్నారు.విజేతల వివరాలు పోటాపోటీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచిన జట్లు:అండర్-17 బాలుర విభాగం: ఆత్మకూర్ (రా) జట్టు ప్రథమ స్థానం సాధించగా, చివ్వెంల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.c అండర్-17 బాలికల విభాగం: సూర్యాపేట రూరల్ జట్టు ప్రథమ స్థానాన్ని, చివ్వెంల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.cఅండర్-14 బాలుర విభాగం: ఆత్మకూర్ జట్టు మొదటి స్థానంలో నిలవగా, సూర్యాపేట అర్బన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది.లి అండర్-14 బాలికల విభాగం: పెన్‌పహాడ్ జట్టు ప్రథమ స్థానాన్ని, చివ్వెంల జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు చికూరి అంజయ్య, ఎండి షరీఫ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ జానీ మియా, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొమ్మెర లాలయ్య మృతి బాధాకరం దేవరకొండ

## - మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**నేరడుగొమ్ము, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి) :**

నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన బొమ్మెర లాలయ్య మృతి చెందడం పట్ల దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.మంగళవారం పెద్దమునిగల్ గ్రామంలోని లాలయ్య నివాసానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే, ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... లాలయ్య మృతి ఆయన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ ఆకస్మిక విషాదం నుండి కోలుకునేలా కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ అరేకంటి రాములు, సర్పంచ్ దూడ బావోజీ, వడత్య బాలు, కుంటిగోర్ల నాగరాజులతో పాటు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# ప్రారంభమైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

## - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి) :** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పరిధిలోని అర్హత కలిగిన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఒక ప్రకటనలో కోరారు . పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైందన్నారు.ఇది సరికొత్త ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ (డి-నోవా) కావున గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా ప్రస్తుతం మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు.నవంబర్ 1, 2026 నాటికి డిగ్రీ పూర్తి చేసి కనీసం 3 సంవత్సరాలు పూర్తయిన వారు అంటే నవంబర్ 1, 2023 కంటే ముందు ఉత్తీర్ణులైన వారు ఈ ఓటు హక్కుకు అర్హులని అన్నారు.అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ పద్ధతుల్లో దరఖాస్తు చేసుకోవచ్చుఅన్నారు. ఆన్‌లైన్ ద్వారా తెలంగాణ ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ (సీఈఓతెలంగాణ .ఎన్ ఐ సి .ఇన్ ) ద్వారా నేరుగా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.ఆఫ్‌లైన్ ద్వారా మీ సమీపంలోని మీసేవ కేంద్రాల్లో లేదా సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తులను సమర్పించవచ్చు అన్నారు. గ్రాడ్యుయేట్స్ దరఖాస్తుతో పాటు డిగ్రీ లేదా డిప్లొమా సర్టిఫికేట్, ఆధార్ కార్డ్, ప్రస్తుత సాధారణ ఓటర్ ఐడీ మరియు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను జతపరచాల్సి ఉంటుందన్నారు. అర్హత కలిగిన వారు నవంబర్ 6 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు మీ హక్కు అని, అది మీ భవిష్యత్తు ను తీర్చిదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఆలస్యం చేయకుండా తక్షణమే తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు.



# ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లను గాలికి వదిలేసిన ప్రభుత్వం

## - విద్యార్థుల సమస్యలను పట్టించుకోని అధికారులు, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్లు

## - తక్షణమే కాస్మోటిక్, మెస్ చార్జీలు విడుదల చేయాలి

## - విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి.

## - బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ

**దేవరకొండ, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి):** ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.హాస్టల్ వార్డెన్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండటం లేదని, అధికారులు కూడా సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయడం లేదని, నాణ్యత లేని ఆహారం అందడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి అధ్వానంగా మారుతోందని ఆయన అన్నారు. మౌలిక వసతుల కొరత, మెస్ సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలు తదితర ఇబ్బందులతో విద్యార్థులు సతమతమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టళ్లలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ హాస్టళ్లను అభివృద్ధి చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వాటి పరిస్థితి దయనీయంగా మారుతోంది. అని బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.ప్రభుత్వం మొద్దునిద్ర వీడి సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్, మెస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# హెల్మెట్ ధరించకపోతే చర్యలు తప్పవు సబ్ ఇన్స్పెక్టర్ లు సి హెచ్ వెంకటేష్,లక్ష్మి నర్సయ్య

**భువనగిరి,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)** భువనగిరి,పట్టణం లోని జగదేవపూర్,చౌరస్తా వద్ద పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో వెహికిల్ చెకింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ లు సి హెచ్ వెంకటేష్వర్లు,లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని,అదే విధంగా ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని కోరారు.తాగి వాహనాలు నడిపితే మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం తొ పాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విస్తృతంగా అవగాహన కల్పించారు. ఆల్కహాల్ సేవించి,ర్యాష్ డ్రైవింగ్,చేస్తూ ఇతరుల ప్రాణాలు తీస్తున్నారని ఆక్సిడెంట్ చేసిన వారు మరియు బాధితుల కుటుంబం రోడ్డున పడుతుందని అటువంటి వాటికి దూరంగా ఉంటు జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమం లొ పోలీస్ అధికారులు పిసిలు తదితరులు పాల్గొన్నారు.





# క్రీడల్లో గురుకుల బాలికల సత్తా

## - జిల్లాస్థాయి కోకో జట్టుకు 8 మంది ఎంపిక

## - నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు దక్కిన ఘనత



**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి**

నియోజకవర్గస్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడల్లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. మంగళవారం కోదాడలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి పోటీల్లో అండర్14, అండర్17 కోకో విభాగాల్లో మొత్తం ఎనిమిది మంది బాలికలు జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు.అండర్14 విభాగంలో సిహెచ్. వర్షిణి, డి. దుర్గాభవాని, కె. బ్లెస్సి, కె. దీక్ష జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. అండర్17 విభాగంలో ఎం. వాసవి, డి. మేఘన, ఎం. కీర్తన, ఏ. రిషిత జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను కోదాడ మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, క్రీడల నిర్వాహకులు, ఫిజికల్ డైరెక్టర్లు అభినందించి మెడల్స్ అందజేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.జిల్లాస్థాయికి ఎంపికైన బాలికలను నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు అభినందించారు. క్రీడల్లో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిరంతర సాధనతో క్రీడా నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ వాణి సూచించారు.విద్యార్థినులను జిల్లా స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ సుశీలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# వృద్ధ తల్లిదండ్రులకు అధికారుల అండ

# సొంతింటికి చేర్చి, కుమారుడి నుండి రక్షణ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):**

కని,పెంచి, ఆస్తులు పంచిన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో అండగా ఉండాల్సిన కుమారుడు ఇంటిలోకి రానీయకుండా అడ్డుకుంటున్నాడని కలెక్టర్కు మొరపెట్టుకున్న వృద్ధ దంపతులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు అండగా నిలిచి.. మంగళవారం సొంతింటికి చేర్చి రక్షణ కల్పించారు. మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ కు చెందిన రిటైర్డ్ కానిస్టేబుల్ సింగం అంజయ్య, యాదమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఒక కుమారుడు చనిపోగా మిగిలిన కుమారుడు కుమార్తెకు విద్యాబుద్ధులు నేర్పించి వివాహాలు కూడా జరిపించారు. పట్టణంలోని చైతన్య నగర్ లో ఉన్న తమ సొంత ఇంటిని కుమారుడికి పట్టా కూడా చేసినట్లు తెలిపారు. కాగా ఇటీవల కుమారుడు వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోకపోగా నానా దుర్భాషలాడుతూ ఇంటి నుండి బయటికి గెంటేసాడని ఆరోపిస్తూ ఇటీవల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కు మొరపెట్టుకున్నారు. దీంతో



స్పందించిన ఆయన వారికి న్యాయం చేయాలంటూ స్థానిక ఆర్డీఓ ఎస్ రమణారెడ్డిని ఆదేశించడంతో పూర్తిస్థాయి విచారణ జరిపిన ఆయన బ్రతికున్నంత కాలం వారి ఆలనా పాలన కుమారుడు చూడాలంటూ సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం తీర్పు చెప్పడంతో ఉత్తర్వుల అమలులో భాగంగా మంగళవారం వన్ టౌన్ సిఐ నాగభూషణం, సిడిపిఓ వేణు, పోలీస్ సిబ్బంది రాజు, రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్



సిబ్బంది సాజిద్, సాంబయ్య, రెవిన్యూ శాఖ నుండి రాజు, నాగిరెడ్డి, నవీన్ సునీల్, అంగన్వాడి టీచర్ గాయత్రి లు వృద్ధ దంపతులను ఇంటిలోకి చేర్చారు. మరి ఆలనా పాలన చూడాలని కుమారుడిని ఆదేశించారు. జీవిత చరమాంకంలో తమకు న్యాయం చేసిన అధికారులకు కృత దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్మార్ట్ కార్డు ల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం - బిఆర్ఎస్ నాయకుడు సతీష్

**పాలకవీడు, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**




స్మార్ట్ కార్డుల పంపిణీ పేరుతోటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. మంగళవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జబ్బలు జరుపుకుంటూ మా పార్టీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుంది అని చెప్పి చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల అసలు ఉపయోగమేందో కూడా చెప్పాల్సిన అవసరం ఉందని మేము డిమాండ్ చేస్తున్నాం. గతంలో రేషన్ కార్డు నెంబర్ తోటి రేషన్ షాప్ దగ్గరికి వెళితే ఆ కుటుంబ సభ్యుడు ఎవరైనా వేలు పెడితే రేషన్ వచ్చేది. కానీ ఇప్పుడు కూడా ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నప్పటికీ మళ్లీ అదే కుటుంబ సభ్యులు ఎవరో ఒకరు వేలు పెడితేనే రేషన్ తీసుకోవడం జరుగుతుంది. గతానికి, ఈ స్మార్ట్ రేషన్ కార్డులకి ఇక తేడా ఎక్కడ ఉందో చెప్పాలి అని మండిపడ్డారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పేరుతోటి కోట్ల రూపాయలను కాంట్రాక్టర్ల నుండి రాష్ట్ర మంత్రులు కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ తెలంగాణ ప్రజలు గుర్తించకపోవడంతోటి ఈ స్మార్ట్ రేషన్ కార్డు లోనే కొత్త స్కామ్ కు తెరలేపి వాటి పైన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ మంత్రుల ఫోటోలను వేయించుకొని ఇలా దొంగ పనులకు తెర లేపుతున్నారు అని ఆరోపించారు. మీరు ఎన్ని చేసినా మీ దొంగ పనులను తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారని మిమ్మల్ని అధికారానికి ఆమడ దూరంలో పెట్టడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో వెంకన్న, కోటేశ్వరరావు, వీరారెడ్డి, కరుణాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.